నేడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష‌అరోరా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కుంభమేళాకు వెళ్లిన సందర్భంగా ఆయా డివిజన్‌లలో సేవా కార్యాక్రమాలు నిర్వహించాలన్నారు.

బ్రహ్మకుమారీస్ అవతరణ, శివజయంతి వేడుకలు

బాలానగర్: డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 89వ అవతరణ, శివజయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరై ఓం శాంతి జెండా ఎగరవేసి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కుటుంబ సభ్యులు బీకే సరోజ, జ్యోతి, మాధవి, నాయకులు మహేందర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే ఆర్టీసీ అభివృద్ధి

మూసాపేట: ఉద్యోగుల అందరి సహకారంతోనే ఆర్టీసీ అభివృద్ధి సాధిస్తుందని డిప్యూటీ ఆర్ఎం కవిత అన్నారు. కూకట్‌పల్లిలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం పవర్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులు ఆర్టీసీ సంస్థ తనది అనే భావనతో పని చేసినప్పుడే సంస్థ అభివృద్ధిలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ హరి, ఎం.ఎఫ్. రాజేశ్వరి, ఓఎస్ రమేష్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న డిపో మేనేజర్ హరి



చెక్కు అందజేస్తున్న బండి రమేష్, వెంకటేశ్వరరావు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కూకట్‌పల్లి: మూసాపేటకు చెందిన భూసాని శ్రావణికి రూ. 54 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావుతో కలిసి శ్రావణి భర్త రమేష్ గుప్తాకు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శివచౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

మోతీనగర్: వివేకానందనగర్‌లోని రోడ్డు నంబర్ 9లోని శివాజీ విగ్రహం వద్ద బుధవారం జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు బీజేపీ అర్బన్ జిల్లా సెక్రటరీ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరవుతారని తెలిపారు.

వ్యభిచారుల బైండోవర్

మూసాపేట: భాగ్యనగర్ కాలనీలో రోడ్లపై నిలబడి పాదాచారులకు, ప్రయాణికులకు సైగలు చేస్తున్న వ్యభిచారులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి భాగ్య నగర్‌కాలనీ బస్టాప్, అల్లూరి ట్రేడ్ సెంటర్ ప్రాంతంలో సోమవారం రాత్రి 8.30 గంటలకు కూకట్‌పల్లి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రయాణికులకు, పాదాచారులకు అసభ్యకరంగా సైగలు చేస్తూ, వ్యభిచారం చేస్తున్న ఏడుగురిని అరెస్టు చేసి కూకట్‌పల్లి తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. నోటీసులు ఇచ్చి విడుదల చేశారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి కల్యాణం

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డినగర్‌లో అభయాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం అనంతరం మంగళవారం సీతారామచంద్ర ప్రభువు కల్యాణం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సాగర్, రాంరెడ్డి, దత్తు, సుదర్శన్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, సాంబశివ రెడ్డి పాల్గొన్నారు.



కల్యాణానికి హాజరైన కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కాంగ్రెస్ శేరిలింగంపల్లి వైస్ ప్రెసిడెంట్ కూన సత్యంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మంగళవారం కలిశారు. కులగణనపై ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఓబీసీల సాధికారత, అభివృద్ధి కోసం, 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. – ఆల్విన్‌కాలనీ

భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

మూసాపేట: ప్రముఖ సంఘసంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతిని మంగళవారం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్క నాగరాజు అధ్యక్షత వహించారు. దళిత నాయకుడు కర్క పెంటయ్య ముఖ్య అతిథిగా హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ విద్య అందించడానికి భాగ్యరెడ్డి వర్మ అలుపెరుగని కృషి చేసిన సామాజిక విప్లవ కారుడని అన్నారు. కార్యక్రమంలో కర్క డాకయ్య, కర్క నర్సయ్య, గురజాల రాజు, పెరుమాండ్ల గోపాల్, బీఆర్ఎస్ నాయకులు కర్క నిఖిల్, సాయి, జగన్, దశరథ్, కర్క మహేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు మంగళవారం 1 కిలోకి ఈ విధంగా ఉన్నాయి. టమాట రూ.13, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 20, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 10, బీన్స్ 40, క్యారెట్ 21, గోబిపువ్వు 18, దొండకాయ 45, చిక్కుడుకాయ 35, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 35, ఆలుగడ్డ 21, కీర 18, దోసకాయ 26, సొరకాయ15, పొట్లకాయ 15, కంద 65, ఉల్లిపొరక 43, ఉల్లిగడ్డ 35, మామిడికాయ 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 10, చామగడ్డ 23, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 40 నుంచి 50, మునగకాయలు 8 నుంచి 10, పచ్చిబఠాణి 25, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 200, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పల్లికాయ 50, లోబా 25గా ఉన్నాయి.

మిడిమిడి జ్ఞానం.. ధనార్జనే ధ్యేయం

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ వైద్యులు

నిజాంపేట్: ఎలాంటి అర్హతలు లేకుండానే కొందరు వైద్యులుగా చెలామణి అవుతున్నారు. మిడిమిడి జ్ఞానంతో ధనార్జనే ధ్యేయంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ క్రమంలో వైద్యాధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రి, క్లినిక్‌లకు నోటీసులు జారీ చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎలాంటి అర్హత లేకపోయినా వైద్యం అందిస్తూ రోగులకు వివిధ మందులను సిఫారసు చేస్తున్నట్లు అధికారులు తనిఖీల్లో గుర్తించారు. లెటర్‌ప్యాడ్‌లో డాక్టర్ అని రాసుకోవడాన్ని ఎన్ఎంసీ అధికారులు సీరియస్‌గా పరిగణించారు.

ముమ్మరంగా తనిఖీలు

మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సోమవారం నియోజకవర్గ పరిధిలో మరోసారి తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ, మల్కాజిగిరి డివిజన్ ఇన్‌చార్జి డా.శోభరాజ్ నేతృత్వంలో బుచ్చిబాబు క్లినిక్‌లో మరోసారి తనిఖీలు జరిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించి నోటీసులు అందజేశారు. మల్లంపేటలోని మరో వైద్యశాల నిర్వాహకులకు సైతం నోటీసు అందజేశారు. పూర్తి నివేదికను డీఎంహెచ్ఓకు అందజేసి వారి నిర్ణయం ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

తనిఖీలతో అప్రమత్తం

మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీల నేపథ్యంలో బాచుపల్లిలోని ప్రైవేట్ క్లినిక్‌ల నిర్వాహకులు, మెడికల్ షాపుల యజమానులు అప్రమత్తమయ్యారు. తమ క్లినిక్‌లు, మెడికల్ షాపులను మూసివేశారు. ప్రధానంగా మల్లంపేటలోని పలు క్లినిక్‌ల నిర్వాహకులు తమ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌కు తాళాలు వేసుకోవడం కనిపించింది. ఇదే విషయాన్ని మండల వైద్యాధికారి డా.స్వర్ణలత సైతం స్పష్టం చేయడం గమనార్హం.

నేడు పాలమూరు బిడ్డల కార్యాలయం ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి, ఎల్లమ్మబండ, జన్మభూమి కాలనీ బస్టాప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తదితరులు హాజరుకానున్నారు. పట్నంలోని పాలమూరు బిడ్డలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ రాజేష్‌ను మంగళవారం బీజేపీ వివేకానందనగర్ డివిజన్ నాయకులు కలిసి సన్మానించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు సహకరించాలని, నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎస్ఐ సతీష్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి, నేతలు మల్లికార్జున్ రెడ్డి, వేణుగోపాల్, కరుణాకర్ తదితరులు తెలిపారు.